# నవభూమి
## పాలమూరు
అనుబంధం
03 ఏప్రిల్,2025 గురువారం పేజీలు:2
www.epaper.navabhoomi.in




### సన్న బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను
# సహించేది లేదు

- ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ
- సంపన్నుడికి సామాన్యుడికి సమాన భోజనం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ఏప్రిల్ 02(నవభూమి ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక కట్టమని దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సామాన్యులకు సంపన్నులకు సమానం భోజనం అందించాలన్న ఉద్దేశంతో సన్న బియ్యాన్ని పంపిణీ చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు పట్టణంలోని 11వ వార్డులోని 2వ రేషన్ షాప్ లో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల వెలుగు నింపేందుకు తీసుకు వస్తున్నామని అందులో భాగంగా ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ పథకాన్ని ప్రతి అర్హత కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలు అవ్వాలని సన్న బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే ఉన్నత అధికారులను ఆదేశించారు. ఈ పథకం విజయవంతంగా అమలు కావడానికి ప్రజలందరూ కలిసి భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. గతంలో దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసే సమయంలో రేషన్ బియ్యం పక్కదారి పట్టేవని,అక్రమ రవాణా జరిగేదని నేడు సన్నబియ్యం పంపిణీతో అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్,తహశీల్దార్ లక్ష్మీ, మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, రేషన్ డిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





### వివాహితపై అత్యాచారం కేసులో
# నిందితుల అరెస్టు

- ప్రెస్ మీట్ లో వెల్లడించిన నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్
- వివాహిత అత్యాచార ఘటనలో పలు విషయాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ
- దర్యాప్తు వేగవంతం చేసిన పోలీసులు



**కల్వకుర్తి,మార్చి 2 నవభూమి** కల్వకుర్తి ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండల పరిధిలోని ఉర్కొండ పేటలో వివాహితపై అత్యాచారం చేసిన నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లో ప్రొడ్యూస్ చేస్తున్నామని జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ అన్నారు. ఈ విషయమై బుధవారం కల్వకుర్తి పట్టణంలోని డిఎస్పి కార్యాలయ ఆవరణలో విలేకరుల సమవేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పి తెలిపిన వివరాల ప్రకారం.. ఉర్కొండ మండలం, ఉర్కొండ పేట గ్రామానికి చెందిన మర్పాకుల ఆంజనేయులు(25), ఎండి సాదిక్ బాబా(28), వాగుల్దాస్ మణి(21), కార్తీక్(20), మట్ట మహేష్ గౌడ్(28), హరీష్ గౌడ్(23), మట్ట ఆంజనేయులు(24) ఏడుగురు సభ్యుల ముఠా వీరు. ఉర్కొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చే భక్తులపై నిఘా ఉంచేవారు. అదే నేపథ్యంలో శనివారం ఓ వివాహిత(27) తన పిల్లలతో ఆలయానికి చేరుకున్నారు. నిందితులలో ఒకడు అదే దేవాలయంలో కాంట్రాక్టు విధులు నిర్వర్తిస్తూ.. వీరిని గమనించి తన అనుచర గణానికి తెలిపాడు. అనంతరం వివాహిత కాలకృత్యాలు తీర్చుకోడానికి తన బంధువుతో ఆలయానికి 150 మీటర్ల దూరానికి వెళ్లారు. అప్పటికే వారిని నలుగురు నిందితులు వెంబడించారు. మిగితా ముగ్గురు సెల్ ఫోన్ ద్వార సమాచారం ఇవ్వడంతో.. వారు ఘటన స్థలానికి చేరుకొని వివాహిత బంధువుపై దాడి చేసి.. ఆమెను ఏడుగురు కలిసి సాముహిక హత్యాచారం చేశారు. అనంతరం అత్యాచారానికి గురైన వివాహిత దాహమేస్తుందని నీళ్ళు అడగగా.. ఆమె ముఖంపై మూత్రం పోశారని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం వారి వద్ద ఉన్న బంగారు వస్తువులు, 6 వేల రూపాయలు తీసుకున్నరన్నారు. ఈ విషయం బయటకి చెప్తే మమ్మల్ని హత్య చేస్తామని బెదిరించారని ఎస్పి వైభవ్ బైక్వాడ్ రఘునాథ్ తెలిపారు. వారు బయటపడి దిక్కుతోచని పరిస్థితులలో సోమవారం ఉదయం ఉర్కొండ మండల పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఈ కేసు డిఎస్పి వెంకటేశ్వర్లు, ఎస్ఐలు కృష్ణ దేవ,కురుమూర్తి, సిఐ లు నాగార్జున,విష్ణు వర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించరన్నారు. సిసి పుటేజ్ ఆధారంగా మొదటగా ఆలయంలో పనిచేస్తున్న నిందితుడిపై దర్యాప్తు కొనసాగించగా.. కొన్ని అంశాలు బయటపడ్డాయని ఆయన అన్నారు. విషయం బయటకి చెప్తే మమ్మల్ని హత్య చేస్తామని వారిని బెదిరించారని ఎస్పీ అన్నారు. వారు బయటపడి దిక్కుతోచని పరిస్థితులలో సోమవారం ఉదయం ఉర్కొండ మండల పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఈ కేసు డిఎస్పి వెంకటేశ్వర్లు, ఎస్ఐలు కృష్ణ దేవ,కురుమూర్తి, సిఐ లు నాగార్జున,విష్ణు వర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించరన్నారు. సిసి పుటేజ్ ఆధారంగా మొదటగా ఆలయంలో పనిచేస్తున్న నిందితుడిపై దర్యాప్తు కొనసాగించగా.. కొన్ని అంశాలు బయటపడ్డాయని ఆయన అన్నారు. వివాహితపై గ్యాంగ్ రేప్ చేసిన ఏడుగురిపై క్రైమ్ 34/2025, 70(గ్యాంగ్ రేప్), 351 (3 క్రిమినల్ ఇంటిమిడేషన్), 310( 2 డకోటి ) సెక్షన్ ల క్రింద నిందితులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. కేసు చేదించి తగిన ఆధారాలతో నిందితులను పట్టుకున్న కల్వకుర్తి డివిజన్ పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిఎస్పి పి. వెంకటేశ్వర్లు, సిఐ లు హర్షవర్ధన్ రెడ్డి,స్ఐ లు మాధవ రెడ్డి, కృష్ణ దేవా, కురుమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి ఏప్రిల్ 02(నవభూమి ప్రతినిధి):** బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుదవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి మాట్లాడారు.ఈ మేరకు తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారని,సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాచరికపు వ్యవస్థ నీడలో జమీందారులు జాగీర్దార్ల అరాచకాలను సహించలేక కడుపు మండి కత్తి పట్టిన వీరుడతను, దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు పాపన్న.సామాన్య గీత కార్మిక కుటుంబంలో జన్మించి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మొగల్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి గోల్కొండ కోట పైన బహుజన జెండా ఎగురవేసి, బహుజన రాజ్యాన్ని స్థాపించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.సర్దార్ సర్వాయి పాపన్న జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,బసవరాజ్ గౌడ్,బాలగౌడ్,రాజా గౌడ్, నరసింహ గౌడ్, రమేష్ గౌడ్, వెంకటయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను ముందస్తుగా ఏప్రిల్ 30వరకు చెల్లించి 5 శాతం రాయితీ పొందండి

## ఎల్ఆర్ఎస్ గడువు పెంచారు సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 2:-** రాష్ట్ర ప్రభుత్వం లే అవుట్ రెగ్యులరైజెషన్ స్కీం(ఎల్ఆర్ఎస్) గడువు ఏప్రిల్ 30వరకు పెంచుతూ జిఓ ఆర్టీ నంబర్ 182 ఈ నెల 2న మున్సిపల్, పట్టణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానా కిషోర్ జారీ చేశారని స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ విలేఖరులకు బుధవారం తెలిపారు. బుధవారం ఎర్లీ బర్డ్ స్కీం కింద 5 శాతం వడ్డీ రాయితీపై ముందస్తు ఆస్తిపన్ను చెల్లించిన ఈగ సత్యనారాయణ ముందస్తు ఆస్తిపన్ను చెల్లించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఎర్లీ బర్డ్ ఇన్సెంటివ్, రిబేట్ ముందస్తు చెల్లింపులను ప్రోత్సహించాలని ప్రభుత్వం ఆదేశించిందనీ ఆయన తెలిపారు. ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకం ఏప్రిల్ 30వరకు కొనసాగుతుందని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎర్లీ బర్డ్ స్కీం గురించి ప్రజలకు తెలిసేలా ప్రచారం చేస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎల్ఆర్ఎస్ గడువు ఏప్రిల్ 30వరకు పొడిగించినందున సంపూర్ణ డాక్యుమెంట్లతో ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరించు కోవాలని ఆయన కోరారు. ప్రజలకు ఆస్తిపన్ను ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకం, ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించడంతో దరఖాస్తు దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఆర్ఐ రామలింగంలున్నారు.



### ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న బియ్యాన్ని

# ఉచితంగా ఇవ్వడం చారిత్రాత్మకం

- ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలి
- నిరుపేదలు సైతం సన్న రకం బియ్యంతో నాణ్యమైన భోజనం చేయాలి
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి









**వనపర్తి ఏప్రిల్ 02(నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి నాణ్యమైన సన్న రకం బియ్యాన్ని ఉచితంగా ఇవ్వడం చారిత్రాత్మకమైనది.ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన ప్రభుత్వంలో నిరుపేదలు సైతం సన్న రకం బియ్యంతో నాణ్యమైన భోజనం చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమతమని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఘనపూర్ మండలంలోని 3వ నెంబర్ చౌకధర దుకాణంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు తో కలిసి వనపర్తి జిల్లాలో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదలకు మూడు పూటల భోజనం పెట్టాలనే ఉన్నత ఆశయంతో ప్రారంభించిన బియ్యం పంపిణీ కార్యక్రమం కాలక్రమేణ ప్రజలు దొడ్డు రకం బియ్యం తినకుండా అమ్ముకోవడంతో తిరిగి మిల్లులకు చేరి రీసైక్లింగ్ కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో శ్రీమంతులు తినే సన్న రకం బియ్యం ప్రతి పేదవాడు సైతం తినాలి అనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఉత్పత్తి పంపిణీ పథకం కింద తెల్ల రేషన్ కార్డుల వారికి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీని కొరకు కేంద్ర ప్రభుత్వం పై రూ. 5,481 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం పై రూ.5173 కోట్ల భారం పడుతుందని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 1 లక్ష 59 వేల 353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5 లక్షల 22 వేల 367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం నాణ్యమైన బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 324 చౌక ధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందుకు 3 వేల 309 మెట్రిక్ టన్నుల సన్న రకం బియ్యం అవసరం ఉంటుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఆర్థిక స్థితిగతులు అంతగా బాగా లేకపోయినప్పటికీనీ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తున్నామని తెలియజేశారు. త్వరలోనే అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పెద్దమందడి మండలంలోని ఒకటవ నెంబర్ రేషన్ షాపు, వనపర్తి మున్సిపాలిటీలోని 1,9,20వ నెంబర్ జాతీయ ఉత్పత్తి పంపిణీ కేంద్రాల్లో, గోపాల్ పేట్, పెబ్బేరు మండలాల్లో సైతం సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహశీల్దార్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## న్యాయవాద వృత్తికి గౌరవాన్ని పెంచాలి

**వనపర్తి ఏప్రిల్ 02(నవభూమి ప్రతినిధి):** న్యాయవాద వృత్తిలో విశేష సేవలు అందిస్తూ, వనపర్తి బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ గా ఎన్నికైన మన సగర పోతులపల్లి శంకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన నాచహల్లి రాజు లనూ మంగళవారం వనపర్తి జిల్లా సగర సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతయ్య సాగర్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తికి గౌరవం పెరిగేలా పనిచేయాలన్నారు.చిలక సత్యం సాగర్, పల్లె సత్యనారాయణ, చిలక బాలస్వామి, గంగాపురి స్వామి, చీర్ల నాగేందర్, చీర్ల ఆంజనేయులు,చీర్ల జనార్ధన్,వీరాస్వామి,చీర్ల ఆంజనేయులు , చీర్ల మహేష్ సాగర్ పాల్గొన్నారు.

